బంగారుబాట

# జాతి నేతలు

**డా॥ బి.వి. పట్టాభిరామ్** Ph.D.

ఎమెస్కో


జాతినేతలు



డా॥బి.వి. పట్టాభిరామ్ Ph.D
ప్రశాంతి కౌన్సిలింగ్ & HRD సెంటర్,
E1 సామ్రాట్ కాంప్లెక్సు, సెక్రటేరియట్ రోడ్,
హైదరాబాదు – 500 004,
Phones: 040-2339 6090/2323 3232
e-mail: bvpattabhiram@hotmail.com
www.pattabhiram.com



ప్రథమ ముద్రణ
నవంబర్, 2002

మూల్యము : రూ. **35-00**

ముద్రణ:
వాసు ఆఫ్‌సెట్ ప్రింటర్స్
విజయవాడ - 3

కూర్పు :
పల్లవి గ్రాఫిక్స్
కాకినాడ, ఫోన్: 0884-2361158

ప్రచురణ
**ఎమెస్కో బుక్స్**
1-2-7, బానూకాలనీ,
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ
హైదరాబాద్ – 500 029, తెలంగాణ
ఫోన్ & ఫ్యాక్స్ : 040-23264028
www.emescobooks.com
e-mail: emescobooks@yahoo.com

# నామాట

ఏ మహనీయుడి చరిత్ర చదివినా, వారి బాల్యంలో ఇంట్లో పెద్దలు కథలు చెప్పేవారనీ, మానవతా విలువలు బోధించేవారనీ, మహాత్ముల చరిత్రలు చెప్పి, ప్రేరణ కల్గించేవారనీ ఉంటుంది. ఇప్పుడు కాలం మారింది. కథలు చెప్పేవారు కంచికి చేరారు. తల్లిదండ్రులిద్దరు ఉద్యోగాలు, వ్యాపారాలు లేదా ఇతర వ్యవహారాల్లో పడిపోయారు. సమష్టి కుటుంబాలు సన్నబడిపోయాయి. మరి నేటి బాల బాలికలకు కథలు చెప్పేదెవరు అంటే 'టెలివిజన్' అనే సమాధానం వస్తుంది. మనముందు తరానికి సంబంధించిన మహనీయుల గురించి, వారు అనుసరించిన బాటల గురించి చెప్పేదెవరు? పిల్లలకు అటువంటి వారి గురించి ఒకటిరెండు పాఠాలు పెట్టినా, మళ్ళీ మరొకరు వచ్చి ఆ పాఠాలు తీసేయడం జరుగుతుంది. అందుకే నేటి బాలబాలికలకు ఇటువంటి పుస్తకాల అవసరం ఉందనిపించి ఈ రచనలు చేసాను. వీటికి ప్రేరణ కల్గించినవారిద్దరు; మా నాన్నగారు భావరాజు సత్యన్నారాయణగారు. ఆయన చార్టర్డ ఇంజనీరుగా ఉండేవారు. 93 ఏళ్ళు జీవించారు. రెండవవ్యక్తి ప్రముఖ పాత్రికేయులు శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు గారు. ఆయన ఆంధ్రప్రభ వార పత్రికలో ఈ వ్యాసాలు రాయించారు. దాదాపు మూడేళ్ళపాటు 'బాలలకు బంగారుబాట' శీర్షికతో వీటిల్లో కొన్ని వ్యాసాలు ప్రచురించారు. వారికి, పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు.

ఆంధ్రప్రభలో ఈ జీవితగాథలు ప్రచురితమవుతున్న సమయంలోనే వేలాది పాఠకులు రాసిన లేఖలు నాలో ఎంతో ప్రేరణ కల్గించాయి. కొన్ని జిల్లాల్లో హెడ్మాస్టర్లు పిల్లలచేత పాఠశాల అసెంబ్లీలో ప్రతి సోమవారం చదివిస్తున్నట్లు. శనివారం దానికి సంబంధించిన మౌఖిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపినపుడు నాకెంతో ఆనందం కల్గింది. అలాగే కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు తమ తెలుగు పాఠాల్లో 7,9వ తరగతుల్లో నా వ్యాసాలు ప్రచురించినపుడు నాకు పరమానందం కలిగింది.

ఈ సీరిస్‌లో ప్రస్తుతం ఆరు పుస్తకాలు మీకోసం సిద్ధంగా ఉన్నాయి. అవి 1.స్ఫూర్తి ప్రదాతలు, 2. జాతిరత్నాలు, 3. కళాకారులు, 4. సంఘసేవకులు, 5. సాహిత్యవేత్తలు, 6. శాస్త్రవేత్తలు. ఇవి పిల్లలకే కాక పెద్దలకు కూడా స్ఫూర్తి కలిగిస్తాయన్న విశ్వాసం నాకుంది. అందుకే ఇవి చదవండి, చదివించండి. బాలబాలికలకు బహుమతిగా అందించండి. వారిలో ప్రేరణ కలిగించండి.

ఈ పుస్తకంలో చక్కని చిత్రాలు గీసిన మా అన్నయ్య శ్రీ బి.వి.సత్యమూర్తికి, ప్రముఖుల చరిత్ర పుస్తకాలు సంపాదించిపెట్టిన హితులు ఉన్నారు వారందరికీ నమస్కృతులు.

బి.వి.పట్టాభిరామ్

## ఇందులో...


1. మహాత్మా గాంధీ . . . . . . . . . . . . . . . . 5
2. రాజేంద్ర ప్రసాద్ . . . . . . . . . . . . . . . . 8
3. సురేంద్రనాథ్ బెనర్జీ . . . . . . . . . . . . . . 11
4. చంద్రశేఖర్ తివారి . . . . . . . . . . . . . . . 14
5. వి. వి. గిరి . . . . . . . . . . . . . . . . . 18
6. మురార్జీ దేశాయి . . . . . . . . . . . . . . . 21
7. దాదాభాయి నౌరోజి . . . . . . . . . . . . . . 24
8. సుభాష్ చంద్రబోస్ . . . . . . . . . . . . . . 27
9. జయప్రకాశ్ నారాయణ్ . . . . . . . . . . . . . 30
10. బులుసు సాంబమూర్తి . . . . . . . . . . . . . 33
11. జాకీర్ హుస్సేన్ . . . . . . . . . . . . . . . 36
12. వినాయక దామోదర్ సావర్కర్ . . . . . . . . . . 39
13. చక్రవర్తి రాజగోపాలాచారి . . . . . . . . . . . 43
14. మదన మోహన మాలవ్యా . . . . . . . . . . . . 46
15. తాంతీయా తోపే . . . . . . . . . . . . . . . . 50
16. అల్లూరి సీతారామరాజు . . . . . . . . . . . . 53
17. భగత్ సింగ్ . . . . . . . . . . . . . . . . . 56
18. ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ . . . . . . . . . . . 59
19. మౌలానా అబ్దుల్ కలామ్ అజాద్ . . . . . . . . 61
20. జవహర్‌లాల్ నెహ్రూ . . . . . . . . . . . . . . 64
21. సరోజిని నాయుడు . . . . . . . . . . . . . . . 67
22. వల్లభ్‌భాయి పటేల్ . . . . . . . . . . . . . . 70
23. డా. రాధాకృష్ణన్ . . . . . . . . . . . . . . . 73
24. బాల గంగాధర తిలక్ . . . . . . . . . . . . . . 76
25. లాల్ బహుదూర్ శాస్త్రి . . . . . . . . . . . . . 79
26. ఇందిరాగాంధీ . . . . . . . . . . . . . . . . . 82
27. పి.వి.నరసింహారావు . . . . . . . . . . . . . . 85

# అహింస



**మహాత్మా గాంధీ**

**(1869-1948)**

**మనకు తెలిసిన మనుషుల్లో మహాత్ముడిగా నీరాజనాలందుకున్న వారు గాంధీజీ మాత్రమే. కత్తులు, కటారులు, తుపాకులు, బాంబులు లేకుండా 'అహింస'నే ఆయుధంగా చేసుకుని తెల్లవారిపై యుద్ధం చేసిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ అందరికీ ఆదర్శప్రాయుడు.**

బాలలూ? భారతదేశంలో ఎవరినైనా ఒక మహా నాయకుడి పేరు చెప్పమంటే, మొట్ట మొదట వారి నోటి నుంచి వచ్చే పేరు గాంధీజీ. ఆయన అంతటి మహోన్నత స్థితికి ఎదగడానికి ఆయన ఎన్నుకున్న బాట ఏమిటో తెలుసా?

మహాత్మాగాంధీ అనుసరించిన అద్భుతమైన బాట "అహింస". తన జీవితంలో అహింసా ధర్మసూత్రాన్ని త్రికరణశుద్ధిగా పాటించి ఆయన 'మహాత్ముడు' అయ్యారు. దెబ్బకు దెబ్బ కొట్టాలని, ఆయుధాల నుపయోగించి తద్వారా రక్తపాతం సృష్టించి కానీ, హింసాత్మక పద్ధతులనుపయోగించి కానీ తన హక్కులను కాపాడుకోవాలని ఆయన ఎన్నడూ అనుకోలేదు. "అహింస ముందు ఎటువంటి గొప్ప శక్తి అయినా తల వంచక తప్పదు. హింసకు సరయిన సమాధానం అహింస మాత్రమే" అని ఆయన నొక్కి నొక్కి వక్కాణించేవారు. భారతదేశం ఇంగ్లీషు దొరల కబంధహస్తాల నుంచి విముక్తి పొందడానికి ఆ "అహింసే" కారణ భూతమయింది.

గాంధీజీ పూర్తి పేరు మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ. 1869 అక్టోబరు 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో కరంచంద్, పుత్లీబాయిలకు జన్మించాడు. మోహనదాస్‌కి పన్నెండవ సం॥లోనే కస్తూర్బాతో వివాహమయింది. ఇంటి వద్ద ఎంత క్రమశిక్షణతో పెరిగినప్పటికీ, పాఠశాలలో కొందరు చెడు స్నేహితుల వలన దురలవాట్లు అబ్బాయి. ముఖ్యంగా నిషిద్ధమైన 'మాంసభక్షణ' చేసేవాడు. తాను



తింటున్న ఆహారం ఒక జీవిని హింసించి చంపి, ఆ మాంసంతో తయారుచేసిందని తెలుసుకుని ఎంతో బాధపడి, సాటి ప్రాణులను హింసించి తినటం మానవత్వం కాదని తీర్మానించుకొని, ఆ క్షణం నుంచి సాత్వికాహారం భుజించాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు.

తను, తన కుటుంబ సభ్యులు తిండికి లోటు లేకుండా జీవితం సాఫీగా గడుపుతున్నప్పటికీ మోహన్‌దాస్‌కి తన తోటి భారతీయులందరూ అలా హాయిగా జీవించలేక పోతున్నారనే వ్యథ ఎక్కువగా ఉండేది. పైగా తన దేశం పాశ్చాత్యుల చేతుల్లో పడినందువలన భారతీయులు మరీ దీనావస్థలో పడిపోయారని వాపోయేవాడు. ఏదో వ్యాపారం చేయడానికి భారతదేశం వచ్చిన పాశ్చాత్యులు, భారతీయుల మంచితనాన్ని ఆసరాగా తీసుకుని, శాశ్వతంగా స్థిరపడిపోయి మన సంస్కృతిని, సాంప్రదాయాలను మంటగలుపుతూ, దేశంలోని అపార సంపదలను కొల్లగొడ్తూ వాటిని తమ దేశాలకు తరలిస్తున్నారనీ, వారిని వెళ్ళగొడితేనే గానీ తనకు మనశ్శాంతి ఉండదని తన స్నేహితులతో అనేవాడు. పాశ్చాత్యులతో పోరాటం సాగించాలంటే ముందుగా చదువు అవసరం అని గ్రహించి, పెద్దల అనుమతి తీసుకుని బారిస్టరు చదవటానికి విదేశాలకు వెళ్ళాడు. అక్కడ ఎటువంటి దురలవాట్లకు బానిస కాకుండా, అన్ని పరీక్షలలోనూ ఉత్తమశ్రేణిలో పాస్ అవుతూ, ఉత్తమ విద్యార్థిగా పేరు పొందాడు.

చదువు అనంతరం భారతదేశం తిరిగి వచ్చి గాంధీ బొంబాయి హైకోర్టులో కొన్నాళ్ళు న్యాయవాదిగా పని చేసి, ధనవంతుల వద్ద తీసుకున్న ఫీజుతో పేదలకు సహాయం చేసి, వారి కేసులను ఉచితంగా వాదించేవాడు. తరువాత ఒక సంస్థ తరపున న్యాయవాదిగా దక్షిణాఫ్రికాలోని ప్రిటోరియాకు వెళ్ళాడు. దక్షిణాఫ్రికాలో దీనాతిదీన స్థితిలో ఉన్న భారతీయుల్ని చూడగానే గాంధీ హృదయం ద్రవించిపోయింది. ఇండియాలోని తెల్లదొరలు తిండికి, బట్టకు కరువైన అభాగ్యులకు "ఉద్యోగాలిస్తాం ఊరేగిస్తాం" అని కల్లబొల్లి కబుర్లు చెప్పి దక్షిణాఫ్రికాలో కూలీలుగా, బానిసలుగా మార్చి వారిని పశువులకన్నా హీనంగా హింసించటం గాంధీ భరించలేకపోయాడు. అక్కడి భారతీయులు తెల్లవారు వెళ్ళే హోటళ్ళకు వెళ్ళకూడదు. వాళ్ళతో సమానంగా రైళ్ళలో ప్రయాణం చేయకూడదు. టోపీ పెట్టుకోకూడదు, వారు నివసించే ప్రాంతాలలో చుట్టుపక్కల ఉండటానికి వీల్లేదు. ఇటువంటి కఠిన నిబంధనలు అక్కడి భారతీయులకు ఎంతో భారంగా ఉన్నప్పటికీ, తెల్లదొరల భయానికి కిక్కురు మనకుండా ఉండేవారు. అటువంటి పరిస్థితిలో గాంధీ వారికి అండగా